# ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

## కూటమి శ్రేణులు ఏలేశ్వరం లింగంపర్తి ఎర్రవరం గ్రామాలలో విస్తృత ప్రచారం.



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా NDA కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజవర్గ ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు మరియు మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు ల ఆధ్వర్యంలో స్థానిక ఎన్డీఏ శ్రేణులు గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలు పంచుతూ, ఓట్లు అభ్యర్థించారు. స్థానిక ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులను, లెక్చరర్లను ఇతర సిబ్బందిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యావేత్తలైన ఉపాధ్యాయులు, లెక్చరర్ లు మరియు ఇతర సిబ్బంది పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రం పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందాలంటే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మద్దతుగా నిలిచి,చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు.. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.. గత ప్రభుత్వాలు రాష్ట్రంలో విధ్వంసాలు విద్వేషాలు ఉంటే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రశాంత వాతావరణ ఉందని అన్నారు.. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, యర్రాబత్తుల గోవింద నాయుడు, మంతెన వెంకటరమణ తదితరులు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారం పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీ

## నగరపాలక కమిషనర్ భావన



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన సోమవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా రామారావు పేట సుబ్బయ్య హోటల్, మోర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే వెహికల్ యార్డుకు వెళ్లి చెత్త తరలింపు వాహనాలను పరిశీలించారు. అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి కి లోవోల్టేజ్ సమస్య పరిష్కరించాలి


## -విద్యుత్ శాఖ అధికారులకు మొర పెట్టుకున్న మల్లేపల్లి గ్రామస్తులు

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం లో మల్లేపల్లి గ్రామం బాగా విస్తరించబడి విద్యుత్ వినియోగం పెరగడంతో లో ఓల్టేజీ సమస్యతో పాటు నిరంతరం విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని దీని నుండి పరిష్కారం చేయాలంటూ గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామస్తులు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ శాఖ అధికారులకు మెమొరాండం ఇచ్చి, సమస్య పరిష్కార విషయమై చర్చించారు.మల్లేపల్లి గ్రామానికి 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్ అందించాలని పక్కనే ఉన్న చిన్న గ్రామాలకు సైతం 24 గంటల త్రీ ఫేస్ కరెంటు అందిస్తున్నారని మండలంలోని పెద్ద గ్రామమైన మల్లేపల్లి గ్రామానికి 24 గంటల త్రీ ఫేస్ కరెంటు లేకపోగా లోవోల్టేజి విద్యుత్ సమస్య ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ మంచినీటి మోటార్లకు సింగల్ ఫేస్ కరెంటు ఉండటంతో మోటార్లు ఆస్తమాను రిపేర్లకు గురవుతున్నాయని తెలిపారు.సత్వరమే ఉన్నతాధికారులతో మాట్లాడి గ్రామానికి 24 గంటల త్రీ ఫేస్ కరెంటు తో పాటు లోవోల్టేజ్ సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.దీంతో స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ కిరణ్ కిషోర్ ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన చోట సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి లో ఓల్టేజీ సమస్య పరిష్కరిస్తానని 24 గంటల త్రీ ఫేస్ కరెంటు విషయమై ఉన్నతాధికారులకు వివరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలిరెడ్డి గంగరాజు, గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం,దార్లంక మాణిక్యం, కాటేపల్లి భద్రం, దిడ్డి చిన్న శ్రీను,కొల్లి త్రిమూర్తులు, బలిరెడ్డి శివ,తలారి బాబురావు, వెలిది సుబ్రహ్మణ్యం,ఉన్నమంట్ల వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, అడబాల సూరిబాబు, నరవ శ్రీనివాస్, దార్లంక నూకరాజు, తెలగ రెడ్డి సూర్య ప్రకాష్, లైన్ మేన్ సురేష్, అసిస్టెంట్ లైన్మెన్ రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లా డ్రగ్ ట్రేడ్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా మోకా వెంకట సుబ్బారావు



పజాభూమి అమలాపురం

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డ్రగ్ ట్రేడ్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా మోకా వెంకట సుబ్బారావు నియమితులయ్యారు. అమలాపురం శ్రీ సాయి నాథ్ మెడికల్ %డ% జనరల్ ఏజెన్సీస్ అధినేత , భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ది ఛాంబర్ ఆఫ్ అమలాపురం ఉపాధ్యక్షులు మోకా వెంకట సుబ్బారావు ను నియమించారు జిల్లా డ్రగ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు నియమించారు. ఈ సందర్భంగా పలువురు మెడికల్ డిస్ట్రిబ్యూటర్ మరియు మెడికల్ వ్యాపారస్తులు ఆయనకి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకుని మృతి

ప్రజా భూమి గండేపల్లి




గండేపల్లి మండలం మురారి గ్రామ శివారున పోలవరం గట్టు వద్ద చెట్టు కొమ్మకు ఉరివేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ మృతునికి 35 నుండి 40 సంవత్సరాల వయసు కలిగి ఉంటుంది. నీలము, పసుపు, నలుపు రంగుల పొడవు చేతులు చొక్కా, బిస్కెట్ రంగు ప్యాంట్, మెరూన్ రంగు అండర్వేర్ ను ధరించాడు. అతని ప్రక్కనే ఒక సైకిల్ పడి ఉంది. స్థానిక వీఆర్ఏ ఇచ్చిన రిపోర్టుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు తెలిపారు. మృతుని యొక్కఆచూకీ తెలిసిన యెడల జగ్గంపేట సీఐ ఫోన్ నెంబర్ 9440796529 మరియు గండేపల్లి ఎస్సై ఫోన్ నెంబర్ 9440904841 కి సమాచారం తెలియజేయవలెను.

# సామర్లకోట శ్రీ చాణిక్య కుమార రామ భీమేశ్వర స్వామి దర్శనం నిమిత్తం భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

ప్రజా భూమి సామర్లకోట



ఈనెల 26 వ తేదీన జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సామర్లకోట శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. సామర్లకోట శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి దేవస్థానంలో 24 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల 15 నిమిషాలకు అంకురార్పణ ధ్వజారోహణ కార్యక్రమాలు, రాత్రి 9.05 నిమిషాలకు స్వామి , అమ్మవారి కళ్యాణం ఉంటుందని ఆయన తెలిపారు. 25 వ తేదీ ఉదయం 6:30 గంటల నుండి స్వామివారి కి అభిషేకములు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తేదీ 26 తేది రాత్రి 1.00 నుండి మరుసటి రోజు 27 %వ%రాత్రి 12.30గంటల వరకు భక్తులకు దర్శనం ఏర్పాటు చేయడమైనది.

తేదీ 27 తేది నఉదయం 6.30 నగంటలకు నుండి శ్రీస్వామి వారికి అభిషేకములు, అమ్మవారి కి కుంకుమార్చనలు జరుగును , మద్యాహ్నం 2.20 ని.ల నుండి దూప సేవ అనంతరం సామర్లకోట పట్టణములో గాంధీ బొమ్మ సెంటర్ నుండి శ్రీస్వామివారి రథోత్సవం ప్రారంభమగును. తేదీ.28తేది న

ఉదయం 6-15 గంటలకు శ్రీస్వామివారికి త్రిశూల స్నానము, ఉదయం 10-15 గంటలకు తీర్థపు సేవ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

తేదీ.1.03.2025 న రాత్రి 7.40 నిమిషాలకు శ్రీ స్వామివారి పుష్ప యాగోత్వము నిర్వహించడం జరుగుతుంది.ఈ ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రజలు వచ్చి స్వామివారిని దర్శనం చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.మహాశివరాత్రి సందర్భంగాభక్తుల సౌకర్యర్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆలయమునకు ఎలక్ట్రికల్ డెకరేషన్, రాత్రి స్వామి కళ్యాణము విక్షించు భక్తులకు, కుర్చోనుటకు తగిన ఏర్పాట్లు, భక్తులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.మహా శివరాత్రి సందర్భముగా భక్తుల సౌకార్యర్థం రాత్రి 1.00 నుండి మరుసటి రోజు అనగా రాత్రి 12 వరకు భక్తుల సౌకర్యార్థం స్వామి, అమ్మవారి ఉచిత దర్శనము, దర్శనం 20/-లు, శీఘ్ర దర్శనం 50/ప్రత్యేక దర్శనం 100/- లు భక్తులకు వీలుగా ప్రతేక క్యూలైన్లు ఏర్పాట్లు చేయడం జరిగింది .

విఐపి లకు 26 వ తేదీ మధ్యాహ్నం 1.00 నుండి 2.30 నిమిషాల వరకు విఐపి దర్శనం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వీఐపీలకు ఇద్దరు లైజన్ అధికారులను నియమించడం జరిగిందని వారు ఎస్.పి. మనోజ్ కుమార్ వారి ఫోన్ నెంబర్ 7013876898, బివి మోహన్ రావు వారి ఫోన్ నెంబర్ 9948566453. కాంటాక్ట్ చేసి విఐపి దర్శనం పొందవచ్చని ఆయన తెలిపారు.

క్యూలైన్లు భక్తులకు మంచినీటి సదుపాయం ఏర్పాట్లు ఇవ్వడం జరిగింది. 27 వ తేదీ సామర్లకోట పట్టణం గాంధీ బొమ్మ సెంటర్ నుండి శ్రీ స్వామివారి రథం సెంటర్ వరకు సుమారు మూడు కిలోమీటర్లు స్వామివారి రథోత్సవం జరుగుతుంది.

మహాశివరాత్రి పర్వదినము రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫైర్ ఇంజన్ సర్వీసు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.పోలిష్ శాఖ సహకారంతో పై రోజులు జరుగు ఉత్సవములకు దేవస్థానము నంద రథోత్సవములో తగు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగును. భక్తులందరూ భక్తి భావంతో దర్శనాలు చేసుకోవాలని ఎవరైనా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సామర్లకోట శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానమునకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖ్ సభ్యులు ఆ ప్రకటనలో వివరించారు.

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

## : ప్రిన్సిపల్ డా. డి. సునీత

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు జవహర్ నాలెడ్జ్ సెంటర్, మహిళా సాదికారిత విభాగం మరియు డా. వినయ్ శంకర్ ఫౌండేషన్, దివాన్ చెరువు సంయుక్తంగా మగ్గం వర్క్ శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ తరగతులు ప్రారంభానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి. సునీత అధ్యక్షత వహించి విద్యార్దినులు స్వయం ఉపాది కలిగి ఉండేలా కొన్ని విద్యలలో నైపుణ్యం కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో డా. వినయ్ సుంకర ఫౌండేషన్ ఛైర్మన్ డా. సుంకరి వేంకటేశ్వర రావు గార్ని సంప్రదించి కళాశాలలో ఈ శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేశామని, విద్యార్ధునులు అన్ని రంగాలలో నైపుణ్యం కలిగి ఉండాలని మారుతున్న




సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. మనిషికి నైపుణ్య విద్య ఆత్మస్థైర్యాన్ని, ఆనందాన్ని ఇస్తుందని ఈ శిక్షణ తరగతులు 20 రోజులు ఉంటాయని ప్రతి విద్యార్థిని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారుఫౌండేషన్ ఛైర్మన్ డా. సుంకరి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ మహిళలు ఇతరుల పై ఆర్థిక అవసరాల కొరకు ఆధారపడకుండా మీ కాళ్ళ మీద మీరు నిలబడేటట్లు ప్రత్యేక నైపుణ్యాలు కలిగి ఉండాలని , అందులో భాగంగా మగ్గం వర్క్ కూడా మీకు తోడ్పడుతుందని ఈ చక్కని అవకాశం అందురు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రూప మీనా , గనిలక్ష్మి, కుమారి , కుమారి తేజ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ పిఓ డా. ప్రయాగ మూర్తి ప్రగడ , విమెన్ ఎమ్పొవెర్మెంట్ కన్వీనర్ శ్రీలక్ష్మి , సభ్యులు కుమారి మేరి రోజలీనా పుష్ప అధ్యాపకులు వి. రామా రావు, కె. సురేశ్ , డా. ఎస్కే. మదీనా , వీరభద్ర రావు , డా బంగార్రాజు , సతీశ్ అధ్యాపకేతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా ఏలేరు నది తీరంలో మహాశివరాత్రి స్థాన ఘట్టాల ఏర్పాటు....

**బిల్లులు బారెడు అభివృద్ధి మూరెడు....**
**మురికి నీటిలో భక్తులు స్నానానికి ఏర్పాటుచేసిన నగర పంచాయతీ అధికారులు....**
**మహాశివరాత్రి స్థాన ఘట్టాల పేరుతో గత సంవత్సరములో 40 లక్షలు డ్రా చేసిన నగర పంచాయతీ.**
**శివరాత్రి స్నాన ఘట్టాలు ఏర్పాట్లు శూన్యం.....**

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం లోని ఏలేరు నది తీరాన ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వైద్య స్థాన ఘట్టాలను ఏర్పాటు చేయడం పరిపాటి. గత ఏడాది ఈ స్థాన ఘట్టాలు ఏర్పాటు నిమిత్తం 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 40 లక్షల రూపాయలు ఏమిటో మెట్లు నిర్మాణం ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రధాన మురికి కాల్వ ని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ నిర్మాణం చేశారు. ఆ నిర్మాణం నాణ్యత లోపం గా ఉందని పలుమార్లు పత్రికా ముఖంగా విలేకరులు ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తం చేసే విధంగా వార్తలు రాసిన పట్టించుకోని ప్రభుత్వ అధికారులు ప్రస్తుతం ఆ నలభై లక్షల రూపాయలతో ఏమి చేశారో కూడా తెలియని పరిస్థితిలో వర్షాకాలంలో వచ్చిన వరదలకు ఏలేరు మిగులు జలాల విడుదలతో ఆ ప్రాంతాలన్నీ కొట్టుకుపోయాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అధికారి యంత్రాంగం చర్య తీసుకోవాల్సి ఉండగా ప్రస్తుతం ఆ ప్రాంతం అంతా తూతు మంత్రం గానే నిర్వహించడం భక్తులకు ఆగ్రహం పుట్టిస్తుంది. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఏలేశ్వరం నగర పంచాయతీ పారిశుధ్య లోపంతో కొట్టుమిట్టాడటమే కాకుండా పది దశాబ్దాలకు పూర్వమే నిర్మించిన శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులు మురికి నీటితో కలిసిన ఏలేరు జలాలలో స్నానం ఆచరించేందుకు ఈ సంవత్సరం ఇబ్బంది పడవలసిందే.

ఏలేరు తీరంలో పారిశుద్ధ్య లోపం గుర్తొచ్చినట్లు కనబడుతున్న నగరపాలక కమిషనర్ నగరపాలక ప్రజాప్రతినిధులు చోద్యం చూడటం విచిత్రం.. ఈ పుణ్యక్షేత్రంలో ఎలా నది లో భక్తులు వేలాదిగా పాల్గొని పుణ్య స్థానాలు చేసేందుకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం చూసి చూడనట్లు పట్టించుకుని పట్టించుకోలేనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు భక్తులు ఆరోపిస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఏలేరు నది తీరాన శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు.మెట్ట ప్రాంతంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన శివాలయానికి మహాశివరాత్రి పర్వదినం రోజున పుణ్య స్థానాలు ఆచరించడానికి వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు.ఏలేశ్వరం మండల గ్రామాలతో పాటు మెట్ట ప్రాంత భక్తులే కాకుండా అటు గిరిజన మండలాల మైదాన ప్రాంత భక్తులు ఆచరించే పుణ్య స్థానాలకు ఏర్పాట్లు ఈ సంవత్సరం నిర్వహించే మహాశివరాత్రి పర్వదినంలో తాన ఘట్టాల నిర్మాణంలో అధికారులు ఆలస్యం చేయడం ఎంతవరకు సభువని భక్తులు ప్రశ్నిస్తున్నారు. స్థాన ఘట్టాల పునర్వ నిర్మాణంలో ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ శూన్యంగా గోచరిస్తున్నాయి. ఐదు సంవత్సరాల క్రితం ఏలేరు నదికి వచ్చిన వరదల వల్ల ఏలేశ్వరం నుంచి అప్పన్నపాలెం గ్రామాలను కలిపే ప్రధాన వారధి పూర్తిగా దెబ్బతింది.దీంతో స్నాన ఘట్టాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.స్థానిక ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలో అధికారులు నిర్వహిస్తున్న స్నాన ఘట్టాల పరిస్థితి దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయి.ఏలేరు నదీ ప్రవాహం వల్ల ఏటి ఒడ్డులు కోతకు గురై దానికి భక్తులు స్నానమాచరించడానికి వీలులేనంత గోతులు ఏర్పడ్డాయి. స్నాన ఘట్టాలను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయవలసిన అధికారులు ఏమి పట్టనట్లు ఉన్నారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు పుణ్య స్నానాలు అచరించడానికి ఏర్పాట్లు చెయ్యలేదని చెప్పాలి.వారధి కుంగిపోయి అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తుంటే నాయకులు చేస్తున్నది ఏమిటో అర్థం కావడం లేదు. మరోపక్క ఎంతో పవిత్ర స్నాన ఘట్టాలుగా భావించే భక్తులు మురికి నీటితో కలుషితమైన ఏలేరు జలాల్లోనే భక్తులు పుణ్య స్నానాలు చెయ్యవలసిన దుస్థితిలో స్నాన ఘట్టాలు ఉన్నాయి.ఏలేశ్వరం పట్టణ మురికి కాలువలు ఈ స్నాన ఘట్టాలకు ఎగువ భాగంలో ఏలేరు జలాల్లో కలుస్తున్నాయి.ఇప్పటికే రోజువారి నదీ స్నానాలు ఆచరించే భక్తులు నదీ జలాల్లో స్నానాలు ఆచరిస్తుంటే వివిధ రకాలైన చర్మవ్యాధులు,అనారోగ్య సమస్యలు, ఎదురవుతున్నాయని సామాన్య ప్రజలు గత దశాబ్ద కాలంగా గగ్గోలు పెడుతున్నారు.అయినా కలుషిత జలాలను కట్టడి చేయాల్సిన పట్టణ పాలకులు ఏనాడు ఆ దిశగా ఆలోచన చేయలేదు.ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినానికి తరలివచ్చే వేలాది భక్తులకు సురక్షితంగా స్నాన ఘట్టాలు ఏవిధంగా ఏర్పాట్లు చేయగలరో సామాన్యులకు అంతుపట్టడం లేదు.దీనిపై జిల్లా ఉన్నత అధికార యంత్రాంగం దృష్టి పెట్టి ఏలేరు నది తీరాన ఉన్న స్నాన ఘట్టాల్లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు త్వరితగతిన ఏర్పాట్లు చేసి భక్తులను ప్రమాదం నుంచి కాపాడాలని పరిశుభ్రమైన ఏలేరు నదీ జలాల్లో మురికి నీరు నిరోధించే ఏర్పాట్లు చేయాలని పరిశుభ్ర వాతావరణం ఉండేలా పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# సమనస జడ్ పి హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి అమలాపురం

అమలాపురం సమీపంలోని సమనసజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులు తయారుచేసిన మల్టీపర్పస్ సైక్లింగ్ మిల్లర్ ప్రాజెక్టు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది . ప్రతిభ కనపరిచిన పి రోహిణి ఎస్ శ శివదన విద్యార్థులను పాటశాల సిబ్బంది సత్కరించారు. వైస్సార్సీపీ సీని యర్ నాయకులు పచ్చిమాల శ్రీనివాసరావు, ఎన్ ఎస్ టీచర్ విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో సోమవారం ఈసన్మానకార్య క్రమాన్ని ఏర్పాటు చేసారు. అదేవిధంగా గైడ్ చేసిన ప్రధానోపాధ్యాయులు నాగ సత్యనారా



యణ, ప్రాజెక్ట్ టీచర్ ప్రకాష్ ని కూడా అభినదించారు.

